విశాలాంధ్ర

సంపుటి 15 సంచిక 149] విజయవాడ • 21-8-1965 శనివారం [6 పేజీలు 8 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు 31 00	రు 34 00
ఆరు మాసాలు	15 50	17 00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2 65	2 90

నాల్గవ ప్రణాళికలో అదనంగా 8 లక్షల పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి సరఫరా?

న్యూఢిల్లీ ఆగస్టు 20

నాల్గవ ప్రణాళికలో అదనంగా కనీసం 8 లక్షల పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలనేది ప్రభుత్వం లక్ష్యమని కేంద్ర విద్యుచ్ఛక్తి నీటిపారుదల శాఖ ఉపమంత్రి శ్రీ యస్ డి మిశ్రా వేదన్నాడు

కొల్హాపూర్‌లో అన్నార్తులపై పోలీస్ కాల్పులు; 6 గురి మరణం

దేశరక్షణ నిబంధనల క్రింద వామపక్ష నాయకులతోసహా మొత్తం 260 మంది అరెస్టు

రెండు రోజులుగా నగరంలో పూర్తి హర్తాళ్

కొల్హాపూర్ ఆగస్టు 20

కొల్హాపూర్‌లో నిన్న మధ్యాహ్నం అన్నార్తులు స్థానిక ధాన్యం మార్కెట్‌పై దాడి చేశారనే కారణంతో పోలీసు కాల్పులు జరపగా ఆరుగురు మరణించారు

నగరంలో హర్తాళ్‌కు పిలుపు ఇచ్చిన వామపక్ష పార్టీలకు చెందిన 14 మంది నాయకులతోసహా మొత్తం 260 మందిని దేశరక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేశారు నిన్నరాత్రంత కర్ఫ్యూ విధించారు

నిన్న, నేడు నగరంలో హర్తాళ్ సాగుతూవుంది

నేడు మున్సిపల్ బస్సులను నడపడానికి అధికారులు ప్రయత్నిస్తూ వున్నారు

ఆర్థికాభివృద్ధి వారిలో కమ్యూనిస్టు పార్టీ యస్ యస్ పి పెజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ రివల్షనరీ పార్టీకి చెందినవారున్నారు నగర మున్సిపల్ ఉపాధ్యక్షుడు మధుకర్ కోరాడే మొదలగు ప్రముఖులంతా అరెస్టయ్యారు

నేడు సూర్యోదయానంతరం కర్ఫ్యూ సడలించారు. నేడు పర్చిత్తి అమవుతోపాటి వచ్చిందని బొంబాయిలోని అధికార వర్గాలన్నాయి.

నగరంలోని పలు వ్యతిరేక రాజకీయ పక్షాలు రాజకీయ పరిస్థితిని తమ స్వాధీనంలోకి తీసుకొని చురుగ్గా పనిచేస్తున్నారనీ అటువంటి వారిని అరెస్టు చేశామనీ మహారాష్ట్ర మంత్రి శ్రీ యస్ దేశాయ్ వ్యాఖ్యానించారు

తొలి వార్త

కొల్హాపూర్ ఆగస్టు 19

ప్రజలకు అవసరమైన ఆహార పదార్థాలను కనీసంగానైనా అందజేస్తామన్న గ్యారంటీని ప్రభుత్వం ఇవ్వాలని ఆందోళనకారులు పెట్టిన నిర్బంధాన్ని కొనసాగించడానికి మహారాష్ట్రలో కొల్హాపూర్ జిల్లా మంత్రి శ్రీ యస్ దేశాయ్ ఒక ప్రకటన చేశారు

అటువంటి ఎటువంటి సరెక్కడా జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం పోలీసు బందోబస్తు చేయడమే ప్రభుత్వం ఆదేశాలిచ్చింది

పోలీసుమంత్రి శ్రీ డి ఎస్ దేశాయ్ బొంబాయిలో ప్రకటించారు

కాశ్మీర్‌లోను ఇతర చోట్ల పాకిస్తాన్ చర్యలు కల్పిస్తున్న తరుణంలో ఇలాంటి ఆందోళనోద్యమాలు జరపడాన్ని ఏమనాలని పోలీసు మంత్రి వ్యాఖ్యానించారు.

నేటి ఘర్షణల అనంతరం అయిదుగురు కన్న ఎక్కువ మంది గుమికూడ రాదనీ పూరేగింపులు జరపరాదనీ ఎంపా కరము లుపయోగించి ఆయాలు తీసుకొని పోరాడని అధికారులు విధించారు ఈనిషేధాజ్ఞలు మూడు రోజులుపాటు

మధ్యాహ్నం 1.30 గంటల మధ్య మూడుచోట్ల పోలీసులు రెండు మార్లుకాల్పులు జరిపారు. మొత్తం 40 రౌండ్లు కాల్చారు

రాష్ట్ర పి ఎస్ డి పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ మీరాంజా కొల్హాపూర్‌లో పోలీసు పోస్టులు పరిపాలనకు సాయంకాలానికి అక్కడికి చేరారు

రాత్రి 11 గంటలకు తనకు చేరిన వార్త ప్రకారం నేటి కొల్హాపూర్ పరిస్థితి అదుపులో వున్నదనీ మహారాష్ట్ర హోంమంత్రి శ్రీ డి ఎస్ దేశాయ్ ఒక ప్రకటన చేశారు

అటువంటి ఎటువంటి సరెక్కడా జరగకుండా రాష్ట్ర మంతటా పోలీసు బందోబస్తు చేయడమే ప్రభుత్వం ఆదేశాలిచ్చింది

మహారాష్ట్రలో హర్తాళ్

సెప్టెంబర్ 2 వ వారంలో జరపాలని మహారాష్ట్ర సంగ్రామ్ సమితి నిర్ణయం

బొంబాయి ఆగస్టు 19

సెప్టెంబర్ రెండవ వారంలో రాష్ట్రవ్యాప్త సమ్మె జరిపించాలని రాష్ట్రీయ సంగ్రామ సమితి మహారాష్ట్రగాక నిశ్చయించింది అధిక ధరలు ప్రభుత్వ ఆహార విధానాలవల్ల నిరసన తెలియజేయడంతో పాటు దేశరక్షణ నిబంధనలనేర ఉత్తమ డిటెన్షన్‌లు రద్దుచేయాలని కూడా కోరుతున్నామని సమితి నేడు చేసినప్రకటనలో చెప్పబడి ది ఈ ప్రకటనపై యస్ యస్ పి కమ్యూనిస్టు పార్టీ పెజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ రివల్షనరీ పార్టీల ప్రతినిధులు కొన్ని కేంద్ర కార్మిక సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు

యస్, యస్ పి వారు కనీసం ఒప్పందాన్ని రద్దుచేయాలని పాకిస్తాన్‌పై గట్టిదెబ్బలు తీయకోవాలని కోరుతూ ప్రకటించారు వారీ విషయాన్ని 24 వ తేదీన ఢిల్లీలోజరిగే సంగ్రామ సమితి సమావేశంలో కూడా చర్చకు పెట్టాలని అనుకుంటున్నారు

సంగ్రామసమితి ఢిల్లీ సదస్సు వాయిదా

శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 20

ఢిల్లీలో జరగవలసిన రాష్ట్రీయ సంగ్రామ సమితి సదస్సు వాయిదా పడింది 24 వ తేదీన ఢిల్లీలో జరిగే సమితి ఎక్జిక్యూటివ్ సమావేశం మాత్రమేనని ప్రదేశ్ కాంగ్రెస్ యూనియన్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ యస్ సత్యనారాయణ రెడ్డిగారు తెలియజేస్తున్నారు

ఈ సమావేశంలో ప్రదేశ్ సంగ్రామసమితి తరపున నడుగుపు ప్రతినిధులు మాత్రమే పాల్గొంటారు

ఇప్పుడు వాయిదావేసిన దృష్ట్యా స్థానిక యూనియన్లు ప్రతినిధులెవ్వరూ ఢిల్లీ బయలుదేరి వెళ్ళనవసరం లేదనీ తిరిగి సదస్సు జరిగే తేదీలు తదుపరి ప్రకటించబడగలవని అయన తెలియజేస్తున్నారు

ఆహారసమస్య తీవ్రతపై కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి చర్చ ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 19

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం నేటక్కడ ప్రారంభమైంది ఈసారి సమావేశంలో ఆహార ధరల పరిస్థితిపై చర్చను ప్రారంభించారు

కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం అయిదురోజులపాటు జరుగుతుంది

ఆహార ధరల పరిస్థితిపై చర్చను పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు ప్రారంభించారు.

అనంతరం ఆంధ్రప్రదేశ్ సంతాలు తమిళనాడు మధ్యప్రదేశ్ కర్నాటక ప్రతినిధులు తమ రాష్ట్రాలలోని పరిస్థితిని వివరిస్తూ విపులీకరణ చేస్తారు

ఆహార సమస్యపై బహిరంగ చర్చకు అవకాశం కలదని, ఆహార పరిస్థితిపై పాలకుల్ని అందోళనను ప్రభుత్వం తీవ్రమైన చర్యలలో అణచివేస్తున్నదని రాష్ట్ర పార్టీల ప్రతినిధులు విమర్శించారు.

దీనిపుడు ప్రజలకు వాస్తవమైన దారిద్ర్యం ఎంతవుందో తెలియజేయడం ఆగిపోతుందనీ, ఈ పద్ధతిని గుర్తించకుండా ప్రభుత్వసమావేశంలో ఎత్తుగడలు వెల్లడాయి

సంయుక్త సోషలిస్టుపార్టీ కమ్యూనిస్టుపార్టీల వ్యక్తిగా ఈ విద్యనూ ఇక్కడ ప్రస్తావించారు కాంగ్రెస్ ప్రభుత్వం తన దివాళాకోరుతనం కప్పిపుచ్చుకోవడానికే వాడుకుంటోందని అయన అభిప్రాయపడ్డారు

నీటి కుళాయిల్లో దారాళంగా సారా

ఇండోర్ ఉదంతం

ఇండోర్ ఆగస్టు 19

ఇండోర్ నగరం కొన్ని వార్డులలో మంచినీటి కుళాయిలో మొన్న మంగళవారంనాడు నీటికి బదులు సారా ప్రవహించి దారుణం చింది

ఈ ఉదంతం గురించి కొందరు ప్రజలు వెంటనే మున్సిపల్‌కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు

ఎక్సైజ్ శాఖకు చెందిన ఒక గోదాములో నిలవచేసిన పీపా కారి సారా నీటి సరఫరా గొట్టాలలో ప్రవేశించినట్లు కమిషనర్ నిర్ధారణ చేశారు

స్థానిక నగర్‌హవేలీలో కొందరు ఉద్యోగులు "అవసరపడ్డవి" యీ నీరు త్రాగి తీవ్రంగా అస్వస్థులయ్యారని పోలీసులు ప్రకటించారు

ఆహార కల్తీ నిరోధక చర్యలు

హైదరాబాద్, ఆగస్టు 20

ఆహారంలో కల్తీ కలుపుతున్న విషయం అధికారుల దృష్టికి తెచ్చినా వారు కలుగజేసుకోవడం లేదు శ్రీ వంకా సత్యనారాయణ ఆంధ్రప్రదేశ్‌లో నేడు తీవ్రంగా విమర్శించారు

తాడేపల్లిగూడెం, గుంటూరు మొదలయిన చోట్ల నిత్యం లో గులకరాయి గుండ కలుపు తున్నారని స్పష్టంగా చెప్పినప్పటికీ ఆ దురన్యాయంచేస్తున్నవారిమీద ప్రభుత్వం ఏ దర్యాప్తు తీసుకోలేదు"

తన దృష్టికి తెచ్చిన దర్యాప్తు తీసుకుంటామని ఆరోగ్యమంత్రి అన్నారు

ఆ నేరం కనుక్కున్నట్లయితే కఠినచర్యలు ఇంక ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం అంటే ఏమిటి? — అన్నారు శ్రీ వంకా సత్యనారాయణ

మంత్రి: మరిన్నిసార్లు నన్నేం చెయ్యమంటారు

శ్రీ వంకా: నేను చెప్పేదేమిటి? నేనేమన్నా వలసివుంటే నేను మీ స్థానంలోనూ మీరు ఆహారమంత్రి చెప్పగలరని అన్నారు

"ఒకినావా నుండి అమెరికా వెళ్ళిపోవాలి"

జపాన్ ప్రధాని సమక్షంలో 50 వేలమంది ప్రజా ప్రదర్శన

టోకియో ఆగస్టు 19

ఒకినావా దీవిని అమెరికానుండి తక్షణం రాబట్టుకోవాలని డిమాండు చేస్తూ యూరోజు యిక్కడ 50 వేల మంది ప్రజలు పెద్ద ప్రదర్శన చేశారు

జపాన్ ప్రధాని ఇసాకుసాదో ఈ రోజు ఇక్కడకు వచ్చిన సందర్భంగా ఈ ప్రదర్శన జరిగింది. ప్రదర్శకులు అయనకు ఒక పెద్ద మహజరును సమర్పించారు

జపాన్‌కు చెందిన ఈ దీవిని అమెరికా వియత్నాంపై విచారా దాడులకు స్థావరంగా మార్చుకున్న విషయం పాఠకులకు విదితమే.

అమెరికా జపాన్ ద్వివిధ రక్షణ సంధిని రద్దు చేయాలనీ, వియత్నాం యుద్ధాన్ని విరమింపు

(మిగతా 5 వ పేజీలో)

చౌక దుకాణంవద్ద క్యూలో మరణించిన కార్మికుడు

ఇండోర్ దుర్ఘటన

ఇండోర్ ఆగస్టు 20

నిన్న చౌక దుకాణం ఎదుట ఒక మిల్లు కార్మికుడు ఆహార ధాన్యంకోసం వరిగాపుడ ఎక్కి మరణించడంపై నేడు ప్రజాసభ వద్యుడా తీర్మానం ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానానికి అనుమతి ఇవ్వటానికి ఇండోర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఛైర్మన్ నిరాకరించడంలో పెద్ద గందరగోళం ఏర్పడి సమావేశం వాయిదా పడింది

60 సంవత్సరాల వయస్సుగల మోతీలాల్ అనే కార్మికుడు నిన్న ఉదయం చౌక దుకాణానికి వెళ్ళాడు రెండు గంటల తర్వాత అతని భార్య టీ కోసమని తన భర్తను ఎదురుచూడడానికి వెళ్ళి భర్త వ్యవహారం తన్ని అక్కడ పడివుండడంచూచింది అతనిని వెంటనే ఆసుపత్రికి చేర్చారు. వైద్య పరిపాలనం అందేలోపునే అతడు మరణించాడు

ఆ కార్మికుడు ఆగస్టు 14 నుండి పనికి రావటంలేదు వైద్య సహాయాన్ని పొందుతూ వస్తే పోస్టుమార్టమ్ వల్ల రక్తం గడ్డకట్టే జబ్బు కారణంగా మరణించినట్లు తెలియవచ్చిందని జిల్లా అధికారులు ప్రకటించారు

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో స్వతంత్రపార్టీ పక్షనాయకుడు ఈ విషయాన్ని వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని ప్రయత్నించారు అధ్యక్షస్థానంలోవున్న కౌన్సిల్ ఉపాధ్యక్షుడు మున్సిపాలిటీకి ఆహార సమస్యలో సంబంధంలేదు గనుక ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి అంగీకరించనని తెలిపారు.

ప్రతిపక్ష పక్షాలవారు డిప్యూటీ ఛైర్మన్ మీద నిప్పు కోపాన్ని చల్లారడానికి ఆయన దానిని ఆమోదించారు

డిప్యూటీ ఛైర్మన్ సమక్షంలోనే వాయిదా వేశారు

170 కోట్లకు పైగా ఎక్సైజ్ దిగుమతిపన్ను హెచ్చింపు

లోక్‌సభలో సప్లిమెంటరీ బడ్జెట్ ప్రతిపాదన

కిరసనాయిల్, తదితర నిత్యావసర వస్తువులపై అదనపు సుంకం

న్యూఢిల్లీ ఆగస్టు 19

ఎక్సైజు, దిగుమతి సుంకాలను హెచ్చిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి నేడు లోక్‌సభలో ఈ ఆర్థిక సంవత్సరానికి సప్లిమెంటరీ బడ్జెట్‌ను ప్రతిపాదించారు

ఆర్థికమంత్రి ప్రతిపాదనల ప్రకారం మోటారుకం కిరోసిన్ హైస్పీడ్ డీసెల్ ఆయిల్‌మీద ఎక్సయిజ్ సుంకం పెరుగుతుంది నిత్యావసర వస్తువుల దిగుమతిపై 100 శాతం దిగుమతి పన్ను హెచ్చవుతుంది

లైట్ డీసెల్ ఆయిల్‌మీద పన్ను తగ్గుతుంది అలాగే విదేశాలనుంచి కొన్ని పరిశ్రమలు దిగుమతి చేసుకునే యంత్రాలపై వేసే దిగుమతి సుంకంపై యిచ్చే రిబేటు పెరుగుతుంది

దీనివల్ల కేంద్రానికి 173 కోట్లు రూపాయల అదనపు ఆదాయం వస్తుంది

ఈ ఆర్థిక సంవత్సరంలో లోటు బడ్జెట్ లేక దాచేసే పేపరుతో ఆర్థిక మంత్రి అనేక వస్తువులపై దిగుమతి సుంకాన్ని, ఎక్సైజ్ డ్యూటీని పెంచారు

నాలుగవ ప్రణాళిక దృష్ట్యా ప్రస్తుత ఆర్థిక పరిస్థితి దృష్ట్యా, ఈ సుంకాలను హెచ్చించినట్లు తెల్పారు

ఎక్సైజ్ డ్యూటీ పెంచడం

ఎక్సైజ్‌డ్యూటీలేనూ పెంచుతూ ఆర్థిక మంత్రి ప్రతిపాదనలు చేశారు

వనస్పతి కిరోసిన్‌మీద పన్నులో తేడా లేకపోయినా మేజరకం "కిరోసిన్‌మీద కిలోలీటర్ 1 కి 53 రూపాయలు పెరుగుతుంది

అన్ని రకాల్ల పొగాకు ఉత్పత్తులమీద ఎంత కనీసం 10 నుండి 15 రూపాయల వరకు పెరుగుతుంది

కొన్ని పరిశ్రమలు అభివృద్ధికి అవసరమయిన యంత్రసామగ్రి దిగుమతిపై సుంకాలు రిబేటు రేటు పెరుగుతుంది వీటిలో కొన్ని పరిశ్రమలకూడా వుంటాయి ఇవి పరిశ్రమ యిన్నూ 25 శాతం రిబేటు 81 శాతానికి పెరుగుతుంది

బాస్మతి కాని రకం బియ్యం ఎగుమతి సుంకం 40 రూపాయలు పెరుగుతుంది

ఎక్సైజ్‌డ్యూటీ పెంచుతూ ఆర్థిక మంత్రి ప్రతిపాదనలు చేశారు

వనస్పతి కిరోసిన్‌మీద పన్నులో తేడా లేకపోయినా మేజరకం "కిరోసిన్‌మీద కిలోలీటర్ 1 కి 53 రూపాయలు పెరుగుతుంది

అన్ని రకాల్ల పొగాకు ఉత్పత్తులమీద ఎంత కనీసం 10 నుండి 15 రూపాయల వరకు పెరుగుతుంది

కొన్ని పరిశ్రమల

విశాలాంధ్ర

చెరకు భూముల శిస్తు హెచ్చింపు బిల్లు

వ్యవసాయ సేకరణకై భూమి శిస్తును పెంచకూడదని ప్రధాని శాస్త్రి ప్రణాళికా సంఘానికి ఒక వైపు చెప్పుతూండగానే, మరో వైపు ఆంధ్ర ప్రభుత్వం ఏదో ఒక రూపంలో భూమి శిస్తులు పెంచుతూనే ఉంది

నిన్న ఆంధ్ర శాసనసభ ఆమోదించిన చెరకు భూముల శిస్తు హెచ్చింపు బిల్లు వల్ల ఆంధ్ర ప్రాంతంలోని రైతాంగంపై అదనంగా 30 లక్షల రూపాయల పన్నుభారం పడుతుంది

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత, ప్రజలపై అదనపు పన్నులు మోపడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక చక్కని సాకు కనిపెట్టింది ఆంధ్ర తెలంగాణాలలోని చట్టాలను, పన్నులను సమన్వయంచేసి రాష్ట్రమంతటా ఒకే రకమైన విధానంఅమలు జరిపేపేరుతో ఏ పన్ను ఏ ప్రాంతంలో తక్కువగా ఉంటే దాన్ని రెండవ ప్రాంతంలోని పాయికి హెచ్చిస్తున్నది

చెరకు భూముల శిస్తు హెచ్చింపు లక్ష్యంకూడ రాష్ట్రమంతటా ఒకే శిస్తురేట్లు అమలు జరపటమని చెప్పినా అర్థికమంత్రి లోగడ బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నట్లు అదనపు పన్నుల సేకరణే బిల్లు తాత్పర్యం

1962 లో ప్రభుత్వం అదనపు శిస్తుచట్టం ప్రవేశపెట్టినప్పుడే మూలే పన్నుపై కాటికాయ పడ్డట్టయింది రైతాంగ పరిస్థితి

కాటికాయపడి దిమ్మెపట్టిన రైతుల తలంపై ప్రభుత్వం మరొక రాయి విసరింది

అదనపు భూమి శిస్తు చట్టంపట్ల రైతాంగంలో ఎంతటి వ్యతిరేకత వ్యక్తంచిందో అనాడు రాష్ట్రమంతటా పాగిన సత్యాగ్రహం రుజువుచేసింది రైతుల ఆగ్రహాన్ని ఉపశమింప జేయటానికి అచట్టంలో నిర్దేశించిన శిస్తు మినహా ఇకభూమిపై శిస్తులు పెంచబోమని రివెన్యూ మంత్రి శాసనసభలో వాగ్దానం కూడ చేశారు

ఐతే, రైతుల పరిస్థితులుగానీ వారికి తా మిచ్చిన హామీలు కాని కాంగ్రెసు ప్రభువుల దృష్టిలో అపేక్షించుటాయని అనుకోవడమే పొరపాటు

ధరల పెరుగుదలతో వ్యవసాయం ఖర్చులు విపరీతంగా పెరిగినమాట ఎవ్వరు కాదనలేరు ఎరువులు బాక్ మార్కెట్ వస్తువుల జాబితాలో చేరింది కాబట్టి చెరకు, వరి వంటి మాగణి పంటలు పెట్టడం మరీ వ్యయప్రయాసలతోకూడినవిషయంగాతయారయింది

విశాఖ జిల్లాలో చెరకు పంట పెట్టడానికి ఎకరాకు 11 వందలు ఖర్చవుతుందనీ ఆదాయం 18 వందల వరకు వుంటుందనీ శాసనసభలో మంత్రిగారే అంగీకరించారు వాస్తవంలో ఈ ఏడు ఈపాటి ఆదాయం కూడా రాలేదని రైతులంటున్నారు మరిఅలాంటప్పుడు ఎకరంపై సుమారు 72 రూపాయల వరకు పన్ను విధించడం ఏ విధంగా సమర్థనీయం?

తెలంగాణాలో చెరకు రైతులపై పన్ను తగ్గించవలసిన అవసరముందని మాజీ వ్యవసాయమంత్రి శ్రీ బలరామి రెడ్డి అధ్యక్షతన వున్న రాష్ట్ర చెరకు సలహా కమిటీయే ప్రభుత్వానికి సిఫార్సు చేసివుండగా దాన్ని తగ్గించడం అటుంచి ఆంధ్రలో పన్ను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించడం న్యాయమా?

పంచదార ఫ్యాక్టరీ యజమానుల అన్యాయాం మూలంగా ఫ్యాక్టరీ ప్రాంతంలోని చెరకు రైతులకుగాని, బెల్లం ధరలు పడిపోతున్నందువల్ల నష్టపడుతున్న ఇతర ప్రాంతాల చెరకు రైతులకుగాని న్యాయం చేయడానికి ప్రభుత్వం ముందుకు రావటం లేదు

బహుశా ఇవన్నీ రచ్చకెక్కుతాయనేమో ప్రభుత్వం బిల్లును ప్రతిపక్షాలకు సంప్రదించడానికి నిరాకరించింది

కనీసం అయిదెకరాలలోపు భూమి కల్గిన రైతులను ఈఅదనపుపన్నునుండి మినహాయించాలని ప్రతిపక్షం చేసిన సూచనను కూడా మంత్రి పెడచెవిని పెట్టడంతో అందుకు నిరసనగా ప్రతిపక్షాలు వాకౌట్ చేయవలసి వచ్చింది

ఈ వాకౌట్ ఈ అదనపు శిస్తు హెచ్చింపుకు వ్యతిరేకంగా చెరకు రైతులు సాగించే రాష్ట్రవ్యాపక ఆందోళనకు నాంది ప్రస్తావన కాగలదని హెచ్చరిస్తున్నాము

"అవసరమయితే యుద్ధ విరమణ శ్రేణినిదాటి పాక్ దుండగులను తుదముట్టిస్తాము" : కాశ్మీర్ ముఖ్యమంత్రి సాదిక్ ప్రకటన

జమ్మూ ఆగస్టు 19

"అవసరమయితే అవాంఛనీయమైన వస్తుత యుద్ధవిరమణ శ్రేణినిదాటి పాక్ విద్రోహులు ఏ స్థావరాలనుంది కాశ్మీర్‌లో ప్రవేశిస్తున్నారో, ఆ స్థావరాలను తుడిచిపెటివేస్తా" అని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి యం సాదిక్ నేడిక్కడ అన్నారు పరిహద్దుల్లో చిక్కాలు కల్పిస్తున్న పాక్ దురాక్రమణ దాడులందరినీ తుడిచిపెట్టి వేస్తా అని ఆయన అన్నారు

ఏఒప్పందాన్నైనా ఉభయ పక్షాలు గౌరవించవలసివుంటుంది ఒకపక్షం వదే వదే ఆ ఒప్పందాన్ని బహిరంగంగా స్పష్టంగా ఉల్లంఘిస్తూ వుంటే రెండవ పక్షం ఒప్పందానికి కట్టుబడి వుండజాలదని పాకిస్తాన్‌కు శ్రీ సాదిక్ హెచ్చరికచేశారు

పూంచ్ జిల్లాలో వి పరిహద్దు సమీప ప్రాంతాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీ సయ్యద్ మీర్‌ఖాసిమ్ అర్థికమంత్రి శ్రీ జి యల్ దోగ్రాలతోనలసి శ్రీ సాదిక్‌దర్శించారు

ఆగస్టు 15 న పాక్‌విద్రోహులు 12 మంది పౌరులను పొడవబెట్టుకొన్న దుర్ఘటన జరిగిన విజయపూర్‌ను ముఖ్యమంత్రి దర్శించి హతులయినవారి ప్రతి కుటుంబానికి వేయి రూపాయలను ఇచ్చారు.

శ్రీనగర్ ప్రజలు ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలను పాక్ ద్రోహులను వట్టి ఇవ్వడంలో వారు సైన్యానికి చేస్తున్న సహాయాన్నుఆయన వస్తుతించారు.

రాష్ట్ర ప్రజల భద్రత నిమిత్తం తగిన ఏర్పాట్లు చేయబడినాయని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

పాక్ దుండగీండ్రను తరిమివేయుటకు లే ప్రజల ప్రతిజ్ఞ

శ్రీనగర్ ఆగస్టు 19

లడక్‌లో ప్రధాన జిల్లా కేంద్రమైన లే పట్టణంలో నిన్న ఒక పెద్దబహిరంగ సభ జరిగింది ఈ సభలో పాకిస్తాన్ తుత్తిత జుతంత్రాలను నమ్మివేయబడంలేదు పాకిస్తాన్‌నుండి ప్రత్యేకంగా కాశ్మీర్‌లో ప్రవేశిస్తున్న పాక్ దుండగీండ్రను కాశ్మీర్ భూభాగం నుండి తరిమివేయబడేంతవరకు ఎటువంటి త్యాగానికైనా సిద్ధమని లే పట్టణ ప్రజలు ప్రతిజ్ఞ చేశారు.

ఇక్కడకు సుమారు 40 మైళ్ళదూరంలోగల బుర్గామ్‌లోను, పట్టణ్ బండిపూర్ జిల్లాలోని హన్‌ద్వారాలలోను యిదే విధమైన బహిరంగసభలు జరిగాయి ఆ సభలలో కాశ్మీరులోనికి ప్రవేశిస్తున్న పాక్ దుండగీండ్రను తరిమివేయటంలో ప్రభుత్వము జేసే కృషిలో ప్రభుత్వముతో తాము పూర్తిగా సహకరిస్తామని తమ మద్దతు ప్రకటించినట్లు ప్రజలు ప్రతిజ్ఞ చేశారు.

బాటాములా అగ్ని బాధితులకు రు 1 లక్ష 50 వేలు పంపకం

బాటాములలోని అగ్నిబాధితులకు 1 లక్ష 50 వేల రూపాయలవరకు పంపకం చేయటం జరిగిందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలిపారు

గత శనివారంరాత్రి పాక్ దొంగ బాటా దుండగీండ్రు బాటాములలో ఇంధనం తగులబెట్టారు ఆ కారణంగా ఆ ప్రాంతంలోని గృహాలన్నీ పూర్తిగా అగ్నికి ఆహుతి అయిపోయాయని ఆయన చెప్పారు

పాక్ దాడినుండి దేశ రక్షణం కేంద్రం తీసుకునే చర్యలు తనకు అంగీకారమేనని జయప్రకాశ్ ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 1

పాయుధ పాకిస్తాన్‌పై కాశ్మీర్‌లో పాల్గొన్న విద్రోహక శక్తులను అణచివేసే దుకు పాక్ ప్రయత్నాన్నుండి దేశరక్షణకు కేంద్ర ప్రభుత్వం తీసుకునే చర్యలను పూర్తిగా బలపరుస్తానని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడ అన్నారు

భారతదేశంపట్ల పాకిస్తాన్ అనుసరిస్తున్న హింసా విధానం ఉన్నత స్థాయికి చేరుకొని ఈ విధంగా దొంగదాడులు విధ్వంసక కార్యకలాపాలతో సమస్త ఏర్పడ దని ఈ పరిస్థితి తనకు ఆందోళన కలిగిస్తున్నదనీ ఆయన తన ప్రకటనలో తెలిపారు

కాశ్మీర్‌లో జరుగుతున్న విధ్వంసక కార్యక్రమాలతో తమకెట్టి సంబంధాలేవనీ అకాశ్మీర్ ప్రజల వంతేనుపడ తాము అంగీకరిస్తే చెడుకున్నామనీ పాక్ నాయకులు చెప్పే వాదన అర్థరహితమనీ అన్నారు

కశ్మీర్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఏ పక్షంకూడా అల్లరి పడనే అగారాన్ని ఆయన వ్యక్తం చేశారు

కర్మాగారాల వివరాలను సోవియట్ నిపుణులు తయారుచేయడం పూర్తయింది

ఈ వివరాలను అత్యంత ఆధునికమైన సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడి తయారు చేయటం జరిగింది.

ఈ కర్మాగారాల నిర్మాణానికి అవసరమైన యంత్రాలు తయారవుతున్న యంత్రశాలలన్నీ సోవియట్ యూనియన్‌లో తయారు చేయబడినవి

కాశ్మీర్ పరిస్థితిపై యూథాంట్ ప్రకటన చేయరు

ఐరాస అధికార ప్రతినిధి వెల్లడి

ఐరాస ఆగస్టు 19

కాశ్మీర్ పరిస్థితిపై వస్తుతానికి ఎటువంటి ప్రకటన చేసే ఉద్దేశం ఐరాస ప్రధాన కార్యదర్శి యూథాంట్‌కు లేదని ఐరాస అధికార ప్రతినిధి నేడిక్కడ అన్నారు

యుద్ధ విరమణరేఖని అతిక్రమించకుండా ఉండవలసిందిగా యూథాంట్ ఎన్నడో కన్నుకు భారత పాక్ దేశాలకు విజ్ఞప్తిచేస్తూ ఉన్నట్లు ఆయన తెల్పారు

పాకిస్తాన్ తరపున వయ్యద్ అలీ భారత ప్రభుత్వం తరపున శ్రీ గోపాల స్వామి పార్థసారథి నేడు యూథాంతను కల్పుకున్నారు

వాయిల్ బ్రిడ్జి వద్ద పోరాటం 5 గురు పాక్ విద్రోహుల హతం

నిన్న పూంచ్ జిల్లా కర్ణ పాక్ సైనికుల కేంద్ర రిజర్వు పోలీసు దళానికి జరిగిన పోరాటంలో ఇద్దరు రిజర్వు పోలీసులు పాకిస్తానీయులు వధింపబడినట్లు తెలుస్తున్నది

మూడు శవాలను భారత సైనికులు స్వాధీనం చేసుకోగలిగారు రెండు శవాలను పాక్ సైనికులు పారిపోతూ తమతో తీసుకు వెళ్ళినట్లు తెలుస్తున్నది.

అక్రమ ప్రవేశకులపట్ల పాక్ 'సానుభూతి'

స్వతంత్రయోధులంటూ దుండగులకు ప్రశంసలు: భుట్టో ప్రకటన

కరాచీ ఆగస్టు 19

"కాశ్మీర్ స్వతంత్రయోధులు "పట్ల తమకు పూర్తి సానుభూతివుందనీ విజ్ఞానికి దాన తమ ఆత్మయులే పాక్ విదేశాంగ మంత్రి జుల్ఫికర్ అలీ భుట్టో నేడిక్కడ ఒక సభలో చెప్పారు

కాశ్మీర్ రంగంలో భారత సైనికులు రెండు వాటాలను స్వాధీనం చేసుకున్న విషయాన్ని ప్రస్తావించి తాము శాంతి కాముకులనీ అందువల్ల భారత్‌పై ప్రతీకారానికి పూనుకోవలంలేదనీ చెప్పారు

కాశ్మీర్ సమస్యపై శాంతియుతంగా భద్రత సంఘానికి విన్నవించి పరిష్కారం కనుగొనవలసివుంటుందనీ ఆయన చెప్పారు అయితే ఇక ముందేమి జరుగుతుందో మాత్రం చెప్పలేకున్నారు

ఐ రాస పరిశీలకులు

దేశం లోతట్టుప్రాంతంలోజరిగే పరిణామాలపై అని పాయాలు చెప్పడం ఐరాస పరిశీలకుల బాధ్యతకాదు అని ఆయన అన్నారు

పోరాట విరమణరేఖ మీదుగా కాశ్మీర్‌లోకి ఛాపీతున్న చొరబాటువాడులు ప్రవేశించకుండ నమికి పరిశీలక బృందం ప్రధాన అధికారులకు విన్నవించుకోవడం కేంద్రానికి విధేయత మచాడుగాదా అని ఒక విలేకరి అడిగారు

యుద్ధ విరమణరేఖను అతిక్రమించి చేయడమే వారివిధి దేశంలో జరిగే వ్యవహారాలతో వారికి ఎలాంటి సంబంధంలేదు అని బుట్టో సమాధానం యిచ్చారు

ఈ పరిస్థితి అంతటినీ గురించి ప్రకటన చేసే సందర్భంలో యూథాంట్ కాశ్మీర్ ప్రజల అభీష్టాన్ని పరిశీలించగలరని ఆశిస్తూన్నాం కాశ్మీర్ సమస్యపై తాము ఆమోదించిన తీర్మానాలను అమలుజరిపించేందుకు సమిష్టి పూనికకు సహకారం కావాలని ఆయన కోరారు

కచ్ ఒప్పందం గురించి మంత్రుల స్థాయి దర్శన విదేశపుల సమస్యను ఆయన ప్రస్తావించారు తాము ఆ సమావేశంలో పూర్తిగా సహకరించి హృదయంతో పాల్గొనాలని ఆశిస్తామని ఆయన చెప్పుకొన్నారు

న్యాయవ్యవస్థా సూచనలను కచ్ ట్రిబ్యునల్ యేర్పాటు కార్యక్రమంలో యోగాంటీ యిచ్చారీ పుటుందని మేము భావించడంలేదు అయితే యీ ఉపబంధంలో అతిశయోక్తిగా అనేక చిక్కులూ జరిగిపోవున్నందున ఆ విషయం యేమౌతుందో అర్థంకాని పరిస్థితిలో చెప్పలేమన్నారు

కాశ్మీర్ విషయంలో పాక్ వైఖరి ప్రపంచమంతా యెరుగనదే కాశ్మీర్ సమస్యపై భారత పాక్ దేశాలమధ్య యుద్ధం యీ ఉపబంధంలో చిచ్చుపెడ్తుందని అని ఆయన అన్నారు

భారత ప్రధాని యిటీవల కాశ్మీర్‌గురించి చేసిన ప్రసంగాన్ని ప్రస్తావించి తాము వెలిబుచ్చిన అభిప్రాయాలు లోపభూయిష్టాలు అని ఆయన అన్నారు

భారతదేశపు పోరాట విరమణ రేఖను తుడిచివేస్తూంది ఐరాస తీర్మానాలను భారతదేశంకూడా ఆ విధాన పరిష్కారాన్ని అపాత్యంచేస్తూవే అని ఆయన అన్నారు

కాశ్మీర్ వార్తలు

యుగోస్లావ్ పత్రికల్లో ప్రముఖంగా ప్రచురణ

భారత్‌పట్ల సానుభూతి

బెల్గ్రేడ్ ఆగస్టు 19

కాశ్మీర్‌లో పాక్ దుండగుల దుర్యత్నం గురించిన వార్తలను యుగోస్లావియా పత్రికలన్నీ ప్రముఖంగా ప్రచురిస్తూ భారత్ పక్షాన్ని సమర్థిస్తూ రాస్తున్నాయి

యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'బోర్బా' బహుళ ప్రచారంగల 'పొలిటికా' పత్రికలు రెండూ భారత్‌పక్షం వహిస్తూ ఈ వార్తలను విపులంగా ప్రచారం చేస్తున్నాయి

ఆ రెండు పత్రికలు ఇంతవరకు సంపాదకీయాలు వ్యాఖ్యలు రాయలేదు

యుగోస్లావియాలో మునిం ప్రజల అధిక సంఖ్యలో నివసిస్తుండే సరాజెవో నగరం నుండి వెలువడే ఒక దినపత్రిక, కాశ్మీర్ రంగంలోని కాశ్మీర్ పరిణామాలు ఇప్పటికే వక్రభాష్యంతో వున్న భారత-పాక్ సంబంధాలను మరింత విషమింప జేశాయనిరాసింది

నేపాల్ పత్రికల్లో

కాఠ్మండు, ఆగస్టు 19

కాశ్మీర్ పరిణామాల గురించి స్థానిక పాక్ దౌత్య కార్యాలయంవారు పెద ఎత్తున భారత వ్యతిరేక ప్రచారంచేస్తున్నారు అయినా స్థానిక పత్రికలేవీ వారి వాదాన్ని అంతగా పట్టించుకోవడంలేదు

భారత్‌భద్రతకు యేర్పడిన ముప్పుగురించి పదుత్పత్తికలు దాదా సానుభూతి వ్యాసాలు రాస్తున్నవి

'దినిక్ నేపాల్' అనే దిన పత్రిక పాక్ పైకి జరిగిన శ్రీనగర్ విరమించి ది బ్రహ్మయోగాన్ని బ్రహ్మయోగం ద్వారానే త్రిప్పికొట్టడం జరుగుతుందన్న భారత ప్రధాని ప్రకటనను హర్షించింది

ఉస్మానియా యూనివర్శిటీ వారు అంగీకరించిన కోర్కెలు

హైదరాబాద్ ఆగస్టు 20

ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థులు ఇటీవల సమ్మె జరిపిన సందర్భంలో యూనివర్శిటీ అధికారులు అంగీకరించిన విద్యార్థుల కోర్కెలను ఈ దిగువ వివరింప జేసినది

పట్టమెంటరీ పరీక్షలలో (రెండు పట్టభద్రులకు మించి తప్పని వారిని) ఉత్తీర్ణులైన కొత్త సంవత్సరం డిగ్రీకోర్సు బి ఏ బి యస్సు బి కాం లలో డిటెన్షన్ చేయబడిన మొదటి సంవత్సరం విద్యార్థుల సందర్భం రెండవ సంవత్సరం తుగతులలోకి పంపించడంలోనికి, అనుమతించ బడుతుంది

ఈ విధంగా రెండవ సంవత్సరం తరగతులకు అనుమతించ బడిన విద్యార్థుల పొడ్యం కొరకు అక్టోబరు నుండి ఏప్రిల్ నెల వరకు ప్రత్యేక తరగతులు నడపబడుతాయి పట్టణాల వారిగా సెక్షన్‌లలో సభ్యుల పరిగణనలోకి తీసుకోనకుండా వీరి కొరకు అన్ని పట్టణాలలోను తరగతులు నడప బడుతాయి

అక్టోబరు నుండి ఏప్రిల్ నెల వరకు జరిగే ఈ రెండవ సంవత్సరం ప్రత్యేక తరగతుల విద్యార్థుల పరీక్షలు ఏప్రిల్ నెల ఆఖరి వారంలో జరుపబడుతాయి రెగ్యులర్ విద్యార్థులతో వీరుకూడా కలిసి డిగ్రీకోర్సులో మూడవ సంవత్సరం తరగతులలోనికి తమ దమ్ములను కొనసాగించడానికి వీలుగా, వీరి పరీక్ష పరిణామాలను త్వరలోనే సకాలంలో ప్రకటించడం జరుగుతుంది

మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులను సంబంధించి ప్రస్తుతం అమలులో వున్న పరీక్ష పద్ధతి అమలులో వుంటకాలం యూనివర్శిటీ అధికారులు విద్యార్థుల సౌకర్యం కొరకు అంగీకరించిన ఈ ఎత్తుగడ అమలులో వుంటుంది

ఇంటర్మీడియట్ డిగ్రీకోర్సు విద్యార్థులకొరకు పట్టమెంటరీ టెస్ట్ ప్రారంభించడానికి ఉస్మానియా యూనివర్శిటీ అధికారులు సూత్రపాయంగా అంగీకరించారు ఇందుకు తగిన ఏర్పాటు పరిశీలనలో వున్నవి

పట్టణాలకు ఇరవైరూపాయలు 4 లేక 5 లేక అన్ని పట్టణాలకు 25 రూపాయల పరీక్షరుసుంగా వసూలు చేస్తారు వి ఎస్సి వి కాం డిగ్రీకోర్సు పరీక్షలకు వసూలుచేసే రుసుము తదనుగుణంగా నిర్ణయిస్తారు

వచ్చేసారి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నడపబడుతాయి

ఈ ప్రతిపాదనలు ఆమోదించడానికి ఉస్మానియా యూనివర్శిటీ అధికారులు సిద్ధంగా వున్నారు

నేపాల్ కాగితపు మిల్లు ఉత్పత్తిశక్తి హెచ్చింపుకు నిర్ణయం

న్యూఢిల్లీ ఆగస్టు 19

నేడు రాజ్యసభలో శ్రీ ఎం డి మణి ప్రశ్నకు పరిశ్రమల ఉపమంత్రి శ్రీ విద్యా దేవ్ మిశ్రా సమాధానం చెప్తూ నేపాల్ మిల్లు ఉత్పత్తిశక్తి 7, వేల టన్నులన్యూస్ ప్రింట్‌కు హెచ్చి తయారుకుందని ఇందు కనుగుణమైన యంత్ర సామగ్రి కొనుగోలుకు అరకు పెట్టుబడి జరిగిందని అన్నారు

మరికొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ నేపాల్ కాగితపు ఫ్యాక్టరీలోనూ వనిక రంగంలోనూ ప్రైవేటు రంగంలోనూ మరికొన్ని ఫ్యాక్టరీల విస్తరణకుగల అవకాశాలను గురించి పరిశీలన జరుగుతున్నదని ఆయన చెప్పారు

నాలవ ప్రణాళికాంతానికి ప్రతిపాదించిన కొత్త పరిశ్రమలకు కలిపి ఒక్కటే కాగితపు పరిశ్రమ కలదని ఆయన తెల్పారు

భాగ్యనగర్ నిర్భాగ్యులు

ముఖ్య నగరాల్లో రవాణా సమస్యలపై నిపుణుల సంఘం

ప్లానింగ్ కమిషన్ సూచన

న్యూఢిల్లీ ఆగస్టు 19

కలకత్తా బొంబాయి ఢిల్లీ మద్రాసు నగరాలలో రవాణా సమస్యలను పరిశీలించి, పరిష్కార మార్గాలను సూచించేందుకు ఒక నిపుణుల సంఘాన్ని నియమించాలని ప్లానింగ్ కమిషన్ ప్రతిపాదించినట్లు రైల్వే శాఖామంత్రి శ్రీ యస్ కె పాటిల్ నేడు రాజ్యసభలో వెల్లడించారు

పట్టణ రవాణాలో మోటార్ రైలుమార్గాల విస్తరణాన్ని కోరుతూ రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తి గురించి ఎత్తుచూపి అడిగిన ప్రశ్నకు రైల్వేశాఖ సహాయ మంత్రి శ్రీ కృష్ణమనాథ్ సమాధానం చెప్పారు

మోటార్ రైల్వేమార్గాలు ప్రైవేటు వినియోగదారులకు అద్దెకు ఇచ్చేటట్లు యివ్వడం వల్ల ప్రజల ఆర్థిక పరిస్థితి మీద ఏ ప్రభావం పడుతుందో అర్థంకాకపోవడం వల్ల ఈ విధానాన్ని అమలుపరచడం సాధ్యపడలేదని ఆయన చెప్పారు

నిరాయుధీకరణ సభలో శ్రీ త్రివేది సూచనకు బ్రిటిష్ ప్రతినిధి అభ్యంతరం

జెనీవా ఆగస్టు 19

జెనీవా నిరాయుధీకరణ సభలో భారత ప్రతినిధి శ్రీ ఎ పి త్రివేది గత వారం చేసిన ఉపన్యాసంలో ఎంతో బాధాకరమయిన అంశాలు కనిపించాయని వాటి దుష్పరిణామాలు చాల హెచ్చుగా వుంటాయనీ నిరాయుధీకరణ సభలో ప్రధాన బ్రిటిష్ ప్రతినిధి ఛార్ ఫాంట్ నేడిక్కడ అన్నారు

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం శీఘ్రంగా దేశాలు సంతకాలు అణుశక్తి నియోగం మీద కూడా అంతర్జాతీయ అజమాయిషీ వుండాలనే సూచన మనిహార్సింది శ్రీ త్రివేది ఇవి అన్నారు:

కాంతకోసం నిరాయుధీకరణ జరిగే అణు రియాక్టర్లమీద విద్యుత్కర్మాగారాల మీద అజమాయిషీ వుండాలనడం వుండేం పని ఇద్దరూరాలందర్నీ 'ఇష్టేసగా తిరగండి అని వదిలిపెట్టి యుద్ధ ప్రకటన అందర్నీ తెళ్ళకు పట్టేశారో గాని భద్రతలను కాపాడాల్సిన పని వుంది. యుద్ధ రసాయనాలు తెళ్ళకు వేసేయటం దుర్వ్యవహారాలను వాటిలో పెట్టడం తెలివైనవాడు చేయవలసిన పని

"శాంతియుత కార్యక్రమాలకు అణుశక్తి వినియోగించే దేశాలూ అణు విద్యుత్కర్మాగారాలూ శాంతియుత వ్యవస్థకు ప్రమాదకరం కావు

రాసాయనిక విశ్లేషణ కర్మాగారాలూ వాయు శోధన కర్మాగారాలూ రాజుల్లో ఉపయోగించే ఇంధనాలను తయారు చేసే నిరాయుధీకరణను అజమాయిషీ చేయాలన్నప్పుడు చూసుకోవలసిన నీతిని

అందువేత అణుశక్తిని అన్ని శాంతియుత అస్త్రాలను తయారు చేసేటందుకుగల అవకాశాలను వాని వాయు శోధన కర్మాగారాలను వదలి ఏవి రియాక్టర్ శాంతియుత కార్యక్రమాల మీద అణు విద్యుత్కర్మాగారాల మీద అంతర్జాతీయ అజమాయిషీ ప్రవేశపెడం సమస్యను పరిష్కరించేటందుకు మార్గం కాదు

శ్రీ త్రివేది ఈ ఉపన్యాస లార్డ్ ఛార్ ఫాంట్‌కు కంటకం అయింది

ఆ రోజున త్రివేది మరొక మాట కూడా అన్నారు

"నిరాయుధీకరణకు సంబంధించిన ప్రతి విషయమూ నేను వేగంగా జరగాలని వుంది అయితే దానికి కొంచెం ముందు వెనక ఉన్నాయి. వస్తుతంవున్నదల్లా సమాధానాన్ని కలవలసిన అవసరంతో పోల్చిచూస్తే అణుయుగాత్మాన్ని అణ్వస్త్రాలు కూడుకోకుండా నిలవరి దాలన్నది అంత ముఖ్యం కానేకాదు"

శ్రీ త్రివేది ఈ అభిప్రాయంతో తానే స్వయంగా ఏకీభవించనని ఛార్ ఫాంట్ అన్నారు

"మనం ఇప్పుడు చేయవలసింది అణ్వస్త్రాలు వ్యాప్తికాకుండా నిరోధించడం. అలా జరిగినప్పుడే ఇప్పుడున్న అణ్వస్త్రాలుకూడా తరుగుతాయి

అణుశక్తిని తాము పోగొట్టివేసినంతతో ఏమీ లాభం వుండదు

శ్రీ త్రివేది మాదిరిగా ముఖ్య ప్రసంగాలు దుర్వ్యవస్థలు అని చెప్పడం పరికాదు. మనం అందరం దుర్వ్యవస్థలమే.

ఉపమానాలు ఎప్పుడూ తప్పు అర్థం ఇస్తాయి వీరి వాదన ప్రకారం ఒక దేశం ఆయుధాలన్నీ తయారు చేయడంతోనే ముఖ్య దుర్వ్యవస్థను గందర్లా దుర్వ్యవస్థను అంతా పోతుందనారి

అణు రాజ్యాలు మాత్రం అన్ని శక్తులు వంటివి ఇవ్వకపోతే అయితే వారిలో కొందరు చాల దుష్టులు దాదాపుంది యోగ్యులూ వున్నారు. కానీ అందర్నీ కలిపి ఒకేగాట కట్టడం అది."

గన్నవరం హైస్కూలు విద్యార్థుల సమ్మె

గన్నవరం ఆగస్టు 19

కృష్ణాజిల్లా గన్నవరం జిల్లా పరిషత్ హైస్కూలులోని బాలిక ఉపాధ్యాయుని తొలగించారు అప్పారావువర్మ స్కూలు పైనున్న విద్యార్థి యుంటేటి జయరావును అక్రమంగా కొట్టారనీ ప్రధానోపాధ్యాయుని శ్రీ ఎ వి సుబ్బారావుకు ఆ విద్యార్థి రిపోర్టు చేసినప్పటికీ ఆ ఉపాధ్యాయునిపై చర్య తీసుకోనందుకు నిరసనగా యీ రోజు సుమారు విద్యార్థులు సమ్మె చేస్తున్నారు ఈ ఉపాధ్యాయుడు యింతకు ముందు నాడా విద్యార్థుల్ని బాధిస్తున్నాడనీ యిందుకు హెడ్మాష్టరు ప్రోత్సాహం వుండబట్టేకారణమనీ విద్యార్థులంటున్నారు.

తెలి గాఫ్ పనివారిచే 'సహాయనిరాకరణపక్షం'

న్యూఢిల్లీ ఆగస్టు 19

అఖిల భారత టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఉద్యోగుల సంఘం (ఎన్ జి టి ఈ ఎ) కేంద్ర కార్యవర్గము పనివారికోరికలకై ఒత్తిడితెచ్చే దుకు పెట్టిందుకు 14 నుండి 27 వరకూ పక్షం రోజులు "సహాయ నిరాకరణ పక్షం" జరపాలని నిర్ణయించింది ఆగస్టు 14 నుండి 17 వరకూ కార్యవర్గం సమావేశ మయింది

ఈ 15 రోజులూ పని వారు "నిరంతర పేరకే పని" పద్ధతిని అనుసరిస్తారన్నారు.

పనివారి డ్యూటీలను సమర్థంగా పూర్తి చేయడంలేదని ఉద్యోగులిచ్చినదానికి ప్రమోషన్లకూ సంబంధించిన నియమాలను అచ్చి తంగా పాటించాలని కార్మికులు కోరుతున్నారు

గుంటూరు జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థుల సమ్మె

గుంటూరు ఆగస్టు 19

కృష్ణాజిల్లా గన్నవరం జిల్లా పరిషత్ హైస్కూలులోని బాలిక ఉపాధ్యాయుని తొలగించారు అప్పారావువర్మ స్కూలు పైనున్న విద్యార్థి యుంటేటి జయరావును అక్రమంగా కొట్టారనీ ప్రధానోపాధ్యాయుని శ్రీ ఎ వి సుబ్బారావుకు ఆ విద్యార్థి రిపోర్టు చేసినప్పటికీ ఆ ఉపాధ్యాయునిపై చర్య తీసుకోనందుకు నిరసనగా యీ రోజు సుమారు విద్యార్థులు సమ్మె చేస్తున్నారు ఈ ఉపాధ్యాయుడు యింతకు ముందు నాడా విద్యార్థుల్ని బాధిస్తున్నాడనీ యిందుకు హెడ్మాష్టరు ప్రోత్సాహం వుండబట్టేకారణమనీ విద్యార్థులంటున్నారు.

ఒరిస్సా ప్రభుత్వ ఆడిట్ నివేదిక ప్రకటించే అధికారం తనకు లేదని టి టి కె

న్యూఢిల్లీ ఆగస్టు 19

ఒరిస్సా ప్రభుత్వలెక్కలకు సంబంధించిన పైవేట్ ఆడిట్ నివేదికను ప్రకటించడానికి కేంద్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి నేడు నిరాకరించారు. ఆ విధంగా ప్రకటించడానికి తనకు అధికారం లేదని ఆయన నేడు లోక్‌సభలో శ్రీ హెచ్ ఎం కామత్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

ఆడిట్ నివేదికలో ఏవైనా సూచనలు చేయబడ్డాయా అని, అలా అయితే ఆ సూచనలేమిటని శ్రీ ఎస్ కె భట్టాచార్య అడిగారు.

అందుమీదట శ్రీ టి టి కృష్ణమాచారి సమాధానం చెబుతూ ఆడిట్ నివేదికలో సూచనలేవి జేయబడినట్లు తనకు జ్ఞాపకంలేదని అన్నారు ఒరిస్సా ప్రభుత్వ లెక్కలకు సంబంధించిన ఈ పైవేట్ ఆడిట్ నివేదికను ప్రకటించడానికి తనకు అధికారం లేదనీ ఆయన అన్నారు

శ్రీ టి టి కృష్ణమాచారి నేడు రాజ్యసభలో రిమాండ్ చేశారు

శ్రీ బూపేష్ గుప్తా మాట్లాడుతూ ఈ విషయం పై చర్చ జరపాలని ఇచ్చిన నోటీసు ఇచ్చారనీ అన్నారు వీరోగు ముఖ్య మంత్రి అలాంటి ప్రకటన ఎలా చేశారో తెల్సుకోవలసిందిగా ప్రధాని గారిని శ్రీ భూపేష్ కోరారు

జనసంఘ నాయకుడు శ్రీ వాజ్‌పాయ్ మాట్లాడుతూ ఇది చాలా తీవ్రమైన విషయమని రాజ్యాంగ రక్షణ ప్రకారం గుర్తించిన రాజకీయపార్టీల విషయాన్ని గురించి ఎవరి నా ఎలా మాట్లాడ గలుగుతారో అర్థం కాని విషయమని అన్నారు

ఈ విషయంపై త్వరలో తన నిర్ణయాన్ని తెలియజేస్తానని స్పీకర్ డా జాకీర్

కరీంనగర్ జిల్లాలో పూర్తిగా దెబ్బతినిన వేరుశెనగ పంట

ఎండాకాలాన్ని మరపిస్తున్న ఎండలకు తట్టుకోలేక ఇంకిపోయిన చెరువులు

ఉత్తీర్ణులైన డాక్టర్లను, ఇంజనీర్లను దేశం కొరకు పూర్తిగా వినియోగించాలి

అమలాపురం తాలూకా యువజన మహాసభలో ప్రదేశ్ యువజనసంఘ ప్రధానకార్యదర్శి ప్రసంగం

ముమ్మిడివరం ఆగస్టు 19

డాక్టర్లుగా, యింజనీర్లుగా సాంకేతిక నిపుణులుగా ఉత్తీర్ణులయిన వారిని నిరుద్యోగ నిర్మూలన దృష్టితోనే కాక దేశంయొక్క అవసరాల నిమిత్తంకూడా వెనువెంటనే ఉద్యోగాలు అభిచేటట్టు చూడాలని అమలాపురం తాలూకా నాలవ యువజన మహాసభలో ప్రసంగిస్తూ ప్రదేశ్ యువజనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. నారాయణరావుగారు కోరారు

కూచు గోదావరి జిల్లా అమలాపురం తాలూకా నాలగవ యువజన మహాసభ 15 వ తేదీనాడు ముమ్మిడివరంలో జరిగింది ఇందు యువ జాతీయ పతాకమును శ్రీ పరిపెల్ల సత్యనారాయణరాజు (మాజీ పంచాయతీబోర్డు సభ్యులు, మండల కాంగ్రెసు కార్యదర్శి) యువజన పతాకమును ముమ్మిడివరం యువజన సంఘ నాయకులు శ్రీ సలమాటి సూర్యనారాయణగార్లు ఆవిష్కరించారు

స్థానిక వరప్రదాయిని టాకీస్‌లో జరిగిన వరప్రసాదగేడుల్లంక గ్రామ యువజన సంఘ అధ్యక్షులు శ్రీ గుడ్డటి వెంకట్రావు గారి అధ్యక్షతన సమావేశం జరిగింది. అమలాపురం తాలూకా నలుమూలల నుండి రమారమి మూడు వందల మంది యువకులు హాజరైనారు. చిరంజీవి కడుపు కుమార్ ప్రార్థనతో సభ ప్రారంభమైనది. ఆహ్వాన సంఘ అధ్యక్షులు కాంగ్రెసు కుటుంబీకులు అయిన శ్రీ ఎళ్ళ లక్ష్మీనరసింహారావు గారు ప్రారంభోపన్యాసం చేశారు. రాష్ట్ర యువజన మహామాత్య ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. నారాయణరావు జిల్లా సంఘ నాయకులు శ్రీ చెలరావు శ్రీ మల్లికార్జునరెడ్డిగార్లు హాజరైనారు. తాలూకా యువజన సంఘ పరిస్థితిని గురించి శ్రీనిట్టుల భరతరావు గారు వివరించగా సమర్థించారు. గత కొంత సంవత్సరాలుగా అక్కడ పనిచేస్తున్న ముమ్మిడివరం యువజన సంఘాన్ని యీనాడు కొందరు స్వార్థ ప్రయోజనాలతో చీలదీసి పోటీగా యువజన కాంగ్రెసు స్టాండింగ్‌కమిటీలకు విధాయకంగా అక్కడ పనిచేయడంలో కలసి రావలసిందిగా వక్తలంతా విజ్ఞప్తి చేశారు

శ్రీ చెలరావుగారు మాటాడుతూ అమలాపురం తాలూకా యువజన సంఘాలన్నిటిలో అనైక్యాభిప్రాయాలు అధికంగా వారిని ఒకే పెత్తనానికి యీ జిల్లాలో ఎక్కడా లేనంత ఎక్కువగా సమీకరించి పనిచేస్తున్నందుకు హర్షాన్ని వెలిబుచ్చారు. యువజనులలో రాజకీయ చైతన్యం పెంచాలని, విద్యార్థులకు, పీటదొడుపులలోపల్సున్న యువజనులకు విద్యోద్యోగాలకి గురిఅవుచున్న నిరుద్యోగులకు ఎక్కువ ప్రాధాన్యతనివ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ నారాయణరావు ప్రసంగం

తదుపరి శ్రీ జి. వి. నారాయణరావుగారు ప్రధానోపన్యాసం చేస్తూ ముమ్మిడివరం యువజన సంఘం చేసినందుకు విస్మయం ప్రకటించారు

మన దేశంలో అనేకతరాలుగా కులాలవారు మతాలవారు పున్నారని దేశంలో అర్థిక అసమానత్వం, ప్రాంతీయ విభేదాలు కుల మత వైషమ్యాలు దేశాభివృద్ధిని దెబ్బతీస్తున్నాయని అన్నారు వామాక్షుడైనటువంటి మన స్వాతంత్ర్యం పవిత్రమంతగా రూపొందించుకోవలసి అన్నారు

ఆయన ఇలా అన్నారు:

భారతదేశంలో సరాసరి ఆయుఃప్రమాణం 41 సంవత్సరాలు కాగా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 10 సంవత్సరాలలో అంటే దాదాపు పరిపక్వత కాలంలో ఏమీ సాధించుకున్నామని పట్టించుకోనంటే ఏమీ కన్నీరుపెట్టలేదు భారత దేశం వ్యవసాయ దేశం అంటారు అన్నవార్ల అంటాడు అయినంటి భారతదేశంలో ఆహార కొరతవచ్చినపడుతున్నాము భారత దేశంలో ఏ దేశంలోను నాలుగోవంతు భూమి కోటి ఎకరాలు సంట భూములు ఉండగా 361 రోజులు పీక్రవ పనాంచే అశోక జీవనదులు ఉండగా క్రమంగా 40 కోటి మంది ప్రజలుపుడగా ఆహారకొరత ఎదురు వస్తుంటుంది అందు ఆలోచించాలని నా జ్ఞప్తి

క్రమేణా పెరుగుతున్న నిరుద్యోగం

మనది మగు దేశాలయిన ఏ వారం ఇన్నాళ్ళు తక్కువ మొత్తంలో దేశాలలో నిరుద్యోగ సమస్య తక్కువగుండేది మన దేశంలో మొదటి ప్రణాళికా కాలంలో 55 లక్షలమంది నిరుద్యోగులు వుండే రెండవ ప్రణాళిక కాలంలో 80 లక్షల మంది మూడవ ప్రణాళిక ఆఖరికి 1 కోటి 20 లక్షలమందికి నిరుద్యోగ సంఖ్య పెరిగింది 4 వ ప్రణాళికాంతానికి 2 కోటి 10 లక్షలమంది నిరుద్యోగుల సంఖ్య మిగులుతుందని అంచనా ఈ నిరుద్యోగులు అంతా ఏ ఒక్కరూ ఆ కీ యే పార్టీ వారో కాదు కదా? కేంద్ర ఆర్థిక మంత్రి సుందరం గారు ఏ ఎవరి చేతులోనో ఏ ఎవరి చేతులోనో ఉన్నట్టు లేదని అంటూ మన దేశంలో ఆహార కొరతవచ్చినప్పుడు ఏలినవారు ఎవరు ఎవరు అనేదానికి అర్థం లేదు కొట్టుకుపోతుంది అని విమర్శించారు

విద్యావంతులలో నిరుద్యోగాన్ని ప్రస్తావించి ఇలా అన్నారు:

బి. ఏ. యం. ఏలు ప్రస్తావన వారికి ఉద్యోగాలు లేక కాళీగా వుంటున్నారు ఇంజనీరింగ్ డాక్టర్ సీటు దొరకక పోయినవారు కాస్త వారికి సీటు కావాలంటే దొరుకుతుందేమో మనకు దాదాపు ఇంజనీర్లు కొరతగా యున్నారు 10 వ తరగతులలో 28 కాలేజీలు వచ్చాయి ఈ కాలేజీలలో చదివిన వారందరికి ఉద్యోగాలు దొరకక గ్రామాలలో ఏర్పరిచేయకపోవడం కాలేజీలలో కాలక్షేపం చేస్తున్నారు ఏ విద్యార్థి అయినా తన చదువు ముగిసిన తరువాత తాను ఏమి చేయవలసి యుంటుందో చెప్పగలిగే విధంగా విద్యావిధాన వుండాలి ఈరోజు చదువుకున్నవే చదువు కొన్నవారు ఉద్యోగం లేక యి టివల్ల తన కుటుంబానికి ఏ వ్యవసాయ పనిలోనో తోడ్పడి పనిచేయడానికి అంటాలేక రెండికి చెడినట్టే పరిస్థితి తయారుకావలసి వస్తున్నది

కట్నం బేరాలకు పనికొచ్చే చదువులు, డిగ్రీలు

ఈ చదువులు డిగ్రీలు కట్నాలు బేరమాడడానికి పనికి వస్తున్నాయి ఇంజనీరింగ్ పాసు వీళ్ళకోసం ఇంజనీరింగ్ పాసు సంపాదించడానికి ప్రారంభించిన పాసు సంపాదించడానికి చదువు ఎంతవరకు చదువు తీసుకొని వెళ్ళవలసి వస్తుందో గ్రహించి యువకులంతా ఐక్యంగా పుండే లోకాన్నిగాని జరగవచ్చు అని లోకనిగ్రహం జరగవచ్చు అని హేంద్ర వారి దయోపాధ్యాయ మీదను గుడు తెచ్చుకోవాలి ఈ రోజున వియత్నాంలో వీరోచితంగా పోరాడుతున్న విప్లవవీర మిలిటరీ కమేండరు ఎనుగు 11 సంవత్సరాలు తమ ఉపన్యాసాన్ని ముగిస్తూ శ్రీ జి. వి. నారాయణరావుగారు, యువజనులలో చెలరేగుతున్న యీ ఆలజడి పోవుటకు ఏమి చేయాలో మార్గ చూపుతూ ప్రముఖులతో పెడలను విజ్ఞప్తి చేశారు

తదుపరి రామచంద్రపురం తాలూకా యువజన సంఘనాయకులు శ్రీ మండ మల్లికార్జునరెడ్డి అమలాపురం తాలూకా యువజన సంఘ అధ్యక్షులు శ్రీ ఎ. ఎస్. ఎ. ఇబ్రాహ్మణ్యంగారు మాటాడినారు అనంతరం తాలూకా యువజన సంఘానికి గౌరవాధ్యక్షులుగా శ్రీ ఎళ్ళ లక్ష్మణరావు (బి. ఏ) అధ్యక్షులుగా శ్రీ ఎ. ఎస్. ఇబ్రాహ్మణ్యం (బి. ఏ. బి. యల్) కు ఉపాధ్యక్షులుగా శ్రీ గుడిపాటి వెంకట్రావు శ్రీ విప్పర్తి అప్పారావు అప్పారావు ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎం. శత్రుఘ్నరావు సహాయ కార్యదర్శులుగా శ్రీ చిక్కా రామచంద్రరావు శ్రీ కనుజు సత్యనారాయణ కోశాధికారిగా శ్రీ ఇనాగాని సత్యనారాయణ మరియు 31 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకొనబడింది

గోదావరి పై వెంటనే బ్యారేజి నిర్మించాలని అమెరికా స్వాధీనాన్నుడు వియత్నాంలో నానాపాట్లన్న యుద్ధాన్ని ఆపివేయాలని ఎంత మళ్ళవత్ర గోదావరిపై బరెయు గ్రామాలను కలుపుకొని వంతెన కట్టాలని పెట్రోల్ డెప్పోలో పనిచేస్తున్న కార్మికులకు పెట్రోల్ డెప్పోలు పనిచేయాలని తీర్మానాలు చేశారు

మహాసభ జయప్రదం కావాలని ఆశిస్తూ శ్రీ వనిలాల గోపాలకృష్ణయ్య కాకినాడ పెద్దాపురం శ్రీ కొల్లా రామచంద్రరావు మరికొందరితో కార్యక్రమం ఎన్నుకోబడింది

ధరలు పెరిగి దిక్కుతోచని పరిస్థితిలో స్వాతంత్ర్య దినమే స్ఫురించని సామాన్యులు

కరీంనగర్ ఆగస్టు 19

['విశాలాంధ్ర' విలేకరి]

కరీంనగర్ జిల్లాలో ఎండల దాటికి తట్టుకోలేక వెరవ చేసుకు ఎండిపోయినాయి వేరుశెనగ పంట పూర్తిగా దెబ్బతిన్నది పునాస పంట లయిన జొన్న, మొక్క జొన్నల పరిస్థితి కూడా అంతంత మాత్రమే పరిస్థితులు కడుపుకు దారి తీస్తాయా అని జిల్లా ప్రజలు తలపోస్తున్నారు ఈ కాలమానపరిస్థితిలో, ధరలుకూడా భరించలేనంతగా పెరిగి, స్వాతంత్ర్య దినోత్సవాలు స్ఫురణకైనా రాని స్థితిలో జనసామాన్యం పుండిపోయింది

కరీంనగరంజిల్లాలో గత 15 40 దినములు నుండి వర్షాలేవు ఎండలు, ఎండకాలాన్ని మరిపిస్తున్నాయి వర్షాలేలేకపోవుటవల్ల, చేతికి వచ్చిన పెరట చేనులు మాడిపోతున్నాయి వేడుకోళ్ళు, వేరుశెనగయుకూడా వర్షాలకొరత దాపరించింది కాబట్టి యీ మధ్యకు ఇంకిపోనే స్థితివచ్చినవలని రావచ్చు ఇతరపునాస నంటలలో మొక్కజొన్న, తొన్న ప్రధానం ఇవి చీడ దీగాలు కాల ప్రాంతాలలో చెడుపుట ఎండలేక నీరు వచ్చినచోట నాటు వేసినా ఎండలవేడికి నీరుమరుగు అయ్యే పరిస్థితి వెళ్ళి తింటున్నాయి. వరిసాగుచేసిన రైతులు రోజున నీరుకొరకు దుర్భరం తయిపోతూంది వేసిన నాటు ఆ ప్రాంతాలలో నీటిమట్టాలు వర్షాలు దాదాపుగా పడిన నీర

రేడియో

ఆదివారం, ఆగస్టు 22

శక 1887 ★ క్రోధన 31

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం - ప్రసార విశేషాలు; 6-40 అం॥వా॥ 6-45 భక్తిరంజని - త్యాగరాజ కృతులు; 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె॥ వా॥ 7-15 ప్రా॥ జి॥ 7 30 వ్యక్తి వాదం - ప్రసంగం తెలుగు; 7-45 ముద్దు సంగీత్ 8 00 అం॥ వా॥ 8-15 హిం॥ వా॥ 8-30 ఎల్లిల కార్యక్రమం; 9-10 సమాప్తి

మధ్యాహ్నం: 12-30 ఎ॥ లలితా దే॥ 1 00 హై రిలే; 1-40 హిం॥ వా॥ 1-50 తె॥ వా॥ 2 00 ప్రసార సమాప్తి.

5-00 అదిగో మనిషి - నాటిక; 4 00 ప్రసార సమాప్తి

సాయంత్రం 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 వీర థ్యూన్సీ - బుర్రకథ 6 00 సద్య వార్తలు; 6-15 ప్రాం॥ వా॥ 6-25 ప్రస్తుతాంశం; 6-30 హై రిలే; 7-00 తె॥ వా॥ 7-15 హై రిలే 7-30 సరస వినోదిని - సమస్యా పూరణం; 7 45 ఏర్మ సంగీతం 8-00 వీణ; 8-30 ఆకాశం అటలసమీక్ష; 8 45 విరామ సంగీతం; 8 55 ప్రస్తుతాంశం 9-00 అం॥ వా॥ 9-15 ఆంగ్లం; 9 25 విరామ సంగీత; 9-30 రాగరసం; 9-45 లలితసంగీతం 10-0 ఎ॥ లలితాదేవి 10-30 అం॥ వా॥ 10-35 వాతావరణ సూచన

ప్రసార సమాప్తి. జన గణ మన.

హైద్రాబాద్ - ఎ

405 4 మీ (740 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం - కార్యక్రమ వివరణ 6-40 అం॥ వా॥ 6-45 భక్తి రంజని - వి॥ రిలే; 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె॥ వా॥ 7-15 లలిత సంగీతం; 7 30 వి॥ రిలే; 7 45 విశార్; 8-00 అం॥ వా॥ 8 15 హిం॥ వా॥ 8 30 మరాటీ (రోజులకు) 9 00 బహ్రాం షేరియే 9-30 కన్నడ (రోజులకు) 10-00 హిందీలో కడుపు కార్యక్రమం; 11-00 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12-30 చిత్రజగత్ 1-00 శ్రీల కార్యక్రమం; 1-40 స్వరవల్లరి - విలయ విద్వాంసులు; 1-50 తె॥ వా॥ 2-00 ప్రాదేశిక సంగీత్ 2-10 ఉ॥ వా॥ 2 20 బాలసోదరుడు; 3-00 నాటిక - వి॥ రిలే; 4-00 సమాప్తి

సాయంత్రం 5 30 - విక ప్రకటనలు; 5-35 లలిత సంగీతం; 6-00 సద్య వార్తలు; 6-15 ప్రాం॥ వా॥ 6-25 ప్రస్తుతాంశము; 6-30 వ్యవసాయక విషయాలు; 7-00 తె॥ వా॥ 7-15 విశేషాల దరలు, వాతావరణం 7-30 వి॥ రిలే 7 45 ప్రాచీన విమర్శక కావ్యాలు - ప్రసంగం; 7 55 విరామసంగీతం 8-0 ఆంగ్ల ప్రసంగం; 8-10 విరామసంగీతం; 8-15 ఈ మానవుని పాట 8-30 సిగర (రోజులకు); 8-30 ఈ వారం ఆటల సమీక్ష; 8-45 సరిదయ సభ; 8-55 ప్రస్తుతాంశం; 9-0 అం॥ వా॥ 9-15 ఉ॥ వా॥ 9-30 ఉర్దూ ప్రసంగం; 9-40 ఉర్దూలో (రోజులకు ఉత్తరాలకు జవాబులు 9-45 అనార్కలి - ఉర్దూ నాటిక; 10-15 విశార్; 10-30 అం॥ వా॥ 10-35 వాతావరణ సూచన, సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - బి

కడప

285 5 మీ (1180 కిలోహెర్జ్)

విశాఖపట్నం

322 8 మీ (930 కిలోహెర్జ్)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39 42 మీ (7555 కిలోహెర్జ్)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం 6-30 హై ఎ॥ వలె; 7-45 సమాప్తి

60 12 మీ (4960 కిలోహెర్జ్)

8-00 హై ఎ॥ వలె; 8-30 వేణువు 9-30 ప్రసార సమాప్తి

420 2 మీ (7140 కిలోహెర్జ్)
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 12 30 హై ఎ॥ వలె; 2 10 గానసుధ; 2-20 హై ఎ॥ వలె; 4-0 సమాప్తి.

60 12మీ (4990 కిలోహెర్జ్)

సాయంత్రం: 6-30 హై ఎ॥ వలె; 7-00 తె॥ వా॥ 7-15 హై ఎ॥ వలె; 8-15 ధ్రువనీల 8-45 హై ఎ॥ వలె; 9-15 ఆంగ్లం; 9-30 ఎమ్, ఎల్ వసంతకుమారి 10-30 హై ఎ॥ వలె; 10-35 సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211 8 మీ 1420 కిలోహెర్జ్)

ఉదయం: 6 30 మంగళగానం; 6-40 అం॥ వా॥ 7-00 తె॥ వా॥ 7-15 మెల్లిశై 7-30 చిత్రగానం; 8-00 అం॥ వా॥ 8-15 ఉస్తాద్ జడేగులాం అలీఖాన్ 8 40 అద విదుషు; 9 30 కళారంగం; 10-00 హామోనియం 10-30 ప్రసార సమాప్తి.

(211 8 మీ (1420 కిలోహెర్జ్)

మధ్యాహ్నం 12-30 కీర్తనమాల 1-00 వాద్యగోష్ఠి; 1-30 అం॥ వా॥ 1-40 హిం॥ వా॥ 1-50 తె॥ వా॥ 2-00 గూడు విడిచిన పక్షులు - నాటిక - తెలుగు, 2-50 కీర్తనల సంగీతము 3-00 ప్రసార సమాప్తి

211 3 మీ (1420 కిలోహెర్జ్)

5-30 నుండి 8-30 వరకు 60 98 మీ పై గూడా

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం॥వా॥ 6-05 ప్రాంతీయ కొలువిగళ్; 6-20 వాతావరణసూచన, స్థానిక ప్రకటనలు, దాక్షిణ్య వార్తలు; కార్యక్రమ వివరణ; 6-35 వయొలిన్, 7-0 తె॥ వా॥ 7-15 వాద్యసంగీతం 7 30 గీత మాలిక; 8-00 ఇతర భాషల సమీక్ష; 8-15 సంగీతమంజరి; 8-30 అటల సమీక్ష; 8-45 విరామసంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-0 అం॥వా॥ 9-15 అంగ్లం; 9 30 పాశ్చాత్య సంగీతం; 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

1939 జీవనవ్యయస్థాయిని అలాగే వంచితే ఇప్పటికి అదే పదివేలు

కర్నూలులో 2000 మంది హాజరైన రాయలసీమ ప్రాంతీయ ఎన్.జి.వో. సభలో శ్రీ శ్రీరాములుగారి విజ్ఞప్తి

[విశాలాంధ్ర విశేషము]

కర్నూలు ఆగస్టు 19

1939 లో జీవన వ్యయం 100 పాయింట్లు అనుకొంటే ఈనాడది 585 పాయింటు అయింది అనాడు రు 30 లు తెచ్చుకొనే ఉద్యోగి అక్షరాలా తిని యింకా రు 10 మిగుల్చు కొనేవాడు నేడు మిగులు సంగతి అ భగవంతుడి కెరుక! జీవనానికే సరిపడదు 'మన సోషలిను తరహా సమాజం లో ఆ 1939 నాటి జీతాలసాయి పడిపోకుండా రక్షించ మంటున్నాము ఇప్పటి కిదే పదివేలు అని 2000 మంది ఎన్ జి వోలు హాజరైన రాయలసీమ ప్రాంతీయసభలో రాష్ట్రసంఘ అధ్యక్షోపాధ్యక్షులు శ్రీ ఎ శ్రీరాములు శ్రీ ఎస్ మహబూబ్‌గారలు విజ్ఞప్తి చేశారు.

ఆగస్టు 15 వ తేదీ సాయంత్రము కర్నూలుజిల్లా ఎన్ జి వో హాల్ ఆవరణలో రాయలసీమ జిల్లాల ప్రాంతీయ ప్రతినిధుల సభ యేర్పాటు చే యబడిన సందర్భములో జిహెర గవర్ణ జరిగినది సభకు సుమారు రెండువేల మంది యన్ జి వోలు దీపర్లు నాలుగవతరగతి ఉద్యోగులు హాజరైనారు

మొదట రాష్ట్రస్థాయి సహాధ్యక్షులు శ్రీ ఎస్ మహబూబ్‌గారు మాట్లాడుతూ ఇలాతన్నారు

"1939 కు పూర్వము రు 30 లు వచ్చే ఎన్ జి వో కు రు 10 మిగులుకూడా వుండేవి ఈనాడు జీతం అంతకెరిగినా అన్ని వస్తువులూ రాను మిగులూ వుండటంలేదు అన్నదు రూపాయకు 8 రేడు విద్యుము లభ్యమయ్యేది అనాడు ఎన్. జి వో యొతో హుందాగా బ్రతికేవాడు మనకు ఈనాడు జీతాలు పెంచమనడము లేదు. 1939 నాటి జీతాల స్థాయి పడిపోకుండా పెరిగిన దరల కనుగుణంగా మాత్రమే డి ఎ పెంచమన్నాము. ఇది జరగకుంటే కాలము మన పోరాటము కొనసాగుతుంది. ఎంత కాలం మనం ఈ విధంగా పోరాడాలని మీ రనుకోవచ్చు ఎంత కాలమయితే యజమాని వుద్యోగి వుంటాడో అంతకాలము సమస్య వుంటాయి ఒక సమస్య తరువాత ఇంకొకటి తత్పన్న మవుతుంది అందువల్ల ఈ వ్యవస్థ వున్నంత వరకూ మన పోరాటము వుంటుందని మీరు గ్రహించాలి

తరువాత రాష్ట్ర సంఘ అధ్యక్షులు, శ్రీ ఎ. శ్రీరాములుగారు ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

ఈ దిన ఆగస్టు 15 స్వాతంత్ర్య మొచ్చిన దినము. 18 సంవత్సరములమంది జరిగిన అభివృద్ధిని గూర్చి మనము తెలుసుకోవాలి మూడు [illegible] ప్రారంభమవుతుంది ప్రజాశాంతిలో మనం యేమైనా లాభము పొందినామా అంటే వున్న జీతము పడిపోయింది. మనము పోషిస్తు తరహా సమాజమును నిర్మిస్తున్నామని మన ప్రభుత్వం ప్రకటించింది అమెరికాలో పెట్టుబడిదారీ ప్రభుత్వమున్నది మన పోషిస్తు తరహా వ్యవస్థకంటే అక్కడే వుద్యోగులకు జీతాలు ఎక్కువగా వున్నవి 1,17) ఎప్పుడైనా వున్నవి. ప్రశాంతిలో అమలు జరుగుతూపోయినందల్ల జీతాలమధ్య అంతరం పెరిగిపోతూనే వున్నది. ఎన్ జి. వోలు జీవితాలు భారాలు దుర్భరమవుతున్నాయి

ఆరు రెట్లు వరకు పెరిగిన జీవనవ్యయం

1939 లో 100 పాయింట్లు అనుకుంటే 1965 లో 585 పాయింట్లకు పెరిగింది. మాకు జీతాలు పెంచమని కాదు కోరేది 1939 నాటి జీతాలు నేటి పరిస్థితుల్లో కాపాడమని కోరుతున్నాము 1939 నాటి 17 పైసలు ఈనాటి రూపాయి అని ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త వి॥ కె॥ ఆర్, వి, రావుగారు తెలియజేసినారు, 1939 లో 100 పాయింట్లకు రు 30/- జీతం వచ్చేవారికి ఈనాడందరికీ ఇంకా రు 13/- తగిలిపోయినది ఈ పడిపోయేదాన్ని రక్షించమని మాత్రం కోరుచున్నాము కాని ఈమధ్య మహారాష్ట్ర ముఖ్యమంత్రి నాయిగవ ప్రణాళిక రాబోతూ వున్నం మీరు కొందము త్యాగముచేస్తే అ ప్రణాళికాంతానికి మీ జీవితాలు బాగా అభివృద్ధి అవుతాయి అని మనలనుద్దేశించి మాట్లాడినారు. నేను కొంచాయి ఎన్ జి వోల వద్దకే మాట్లాడుతూ మీరు మీ ముఖ్యమంత్రి దోచించిన దాన్ని అనుకున్నవరకండి. హోటలుకెళ్ళండి. మీకు కావలసినవి తినండి తరువాత బిల్లు ఇచ్చేటప్పుడు అందులో 25% త్యాగం చెయ్యమనండి. ఎందుకంటే 4వ ప్రణాళిక రాబోతుంది అని చెప్పింది అన్నారు ఏమి జరుగుతుంది. హోటలు యజమాని పోలీసులను పిలుస్తాడు పోలీసులు యజమానిని రక్షించకపోతే ముఖ్యమంత్రి అడిగాన్ని అమలు జరుపుతామని చెప్పండి అదే విధంగా కిరాణా అంగడిలో బట్టలు వగైరా అన్నిచోట్ల చెప్పండి. జరిగేది ఏమిటి 25% త్యాగము యెవ్వరూ చెయ్యరు మరి ఎన్ జి వోలు మాత్రం త్యాగము చెయ్యగలరా? ఇది చాలా హాస్యాస్పదమైన వాదన.

మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాల ఇంగితజ్ఞత

మద్రాసురాష్ట్రంలో ఏ ఆందోళన లేకుండా ఉద్యోగులకు జీతాలు పెంచినారు మద్రాసు రాష్ట్రం చాలా వ పన్నుపైనది కాబట్టి అ ధనం చేసినారు అనుకోవచ్చును కాని మనకంటే ఎంతో తక్కువ జీతాలు వున్న మైసూరు రాష్ట్రంలో గూడా అదే విధంగా పెంచినారు అదే విధంగా కేరళలో పెంచినారు, మన ప్రభుత్వం ఈ చుట్టురాష్ట్రాల కంటే అర్థికంగా వెనుకబడి వున్నదా? ఈ వాదన సరియైనది కాదు

మన పోషిస్తు తరహా రాజ్యంలో 1939 నాటి జీతాలు పడిపోకుండా రక్షిస్తామని మన ముఖ్యమంత్రిగారు పైనాన్సు కమిషన్ రిపోర్టు వచ్చే వరకు ఆగమంటున్నారు దరల పెరుగుదల గూర్చి ఆహార పదార్థాలలో 1% ఇతర పదార్థాలు కలుపవచ్చు అనే ఆహార మంత్రి వాదన గూర్చి కానపెట్టుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు 1% ఇతర పదార్థాలతోపాటు 1% ఎండ్రిన్ కూడా కలిపితే ఆహార పదార్థ పరిష్కారమవుతుందని ఎంతో బాధతో చెప్పినారన్నారు సరే మనం ఎంతో ఓపిక పట్టినాము ఈ నెల 31 వ తేదీ వరకు గడువుపెడదాము అతరువాత మన మందరం ఒక దినము పనికి సెలవు పెట్టి వలసివస్తుంది మీరందరూ సిద్ధంగా వుండాలి. పోరాటము ఆపకా యేయే చూపాలి తీసుకుంటు దో చెప్పలేను దీనికి డబ్బు అవసరము. రాష్ట్రములో 80 వేల మంది ఎన్ జి వోలు వున్నారు ఒక్కొక్కడు రు 2/-వంతున ఇస్తే లక్ష అవుతే వేలు అవుతుంది. ఒక్కొక్కడు రు 5/-వంతున ఇస్తే 4 లక్షలు అవుతుంది అని ముగించారు

తరువాత శ్రీ డి. ఎస్ నాయుడుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఉపాధ్యాయులపై అధికారి దౌర్జన్యం

రాజమండ్రి ఆగస్టు 19

